

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 29 అక్టోబరు 2025 | పేజీలు 8


# గోవిందా.. కురుమూర్తి వాస గోవిందా..



- అంగరంగ వైభవంగా ఉద్దాల ఉత్సవం
- గోవింద నామస్మరణతో మార్మోగిన కురుమూర్తి కొండలు
- భక్తులతో కిక్కిరిసిన జాతర మైదానం
- అడుగడుగున దాసంగాలు పోటెత్తిన భక్తజనం

చిన్నచింతకుంట సూర్యన్యూస్: తెలంగాణ పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా భక్తులు కొలిచే శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా కురుమూర్తి జాతర మైదానము గుట్టలు భక్త జనసాంద్రమయ్యాయి బ్రహ్మోత్సవాలలో కీలకమైన ఘట్టమైన ఉద్ధాల వేడుకను భక్తులు కనులారా వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలు వచ్చారు కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రానికి వెళ్లే రహదారులు ఉదయం నుంచే ఎద్దుల బండ్లు ఆటోలు వాహనాలలో  కిటకిట లాడాయి. భక్తులు పుష్కరిణిలో పవిత్ర స్నానాలు ఆచరించారు స్వామిని దర్శించుకున్నారు దాసంగాలు సమర్పించి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు స్వామివారి దర్శనం కోసం భక్తులు గుట్ట కింద నుంచి పై వరకు  భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు.











**ఉద్దాల ఉత్సవము ప్రారంభం :** బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవము వడ్డేమాన్‌లో ప్రారంభమైంది వారం రోజులపాటు దళితులు నియమ నిష్టాలతో తయారు చేసిన స్వామివారి పాదు కలు ఉద్ధాలు ప్రత్యేక పూజలు అనంతరము ఉద్దాల ఊరేగింపు ప్రారంభమైంది పల్లమర్రి లో మేదరులు తయారుచేసిన చాటను ఊరేగింపుగా వడ్డమానులోని ఉద్దాల

మిగతా 2లో

## ప్రజల ఇబ్బందులు తొలగించి
# సత్వర పరిష్కారం చూపిస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- టిడి గుట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన



**మహబూబ్ నగర్,సూర్య ప్రతి నిధి:** పట్టణంలోని టిడి గుట్ట రైల్వే గేటు వద్ద మంగళవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. భారత రైల్వే శాఖ డబుల్ లైన్ రైల్వే ట్రాక్ నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో, రైల్వే శాఖ ప్రహారీగోడ (కాంపౌండ్ వాల్) నిర్మించింది. రైల్వే కాంపౌండ్ వాల్ ద్వారా రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే  తెలుసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే టిడి గుట్ట రైల్వే గేటు నుండి బోయపల్లి రైల్వే గేటు వరకు రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న నివాస ప్రాంతాలను పరిశీలించారు.

మిగతా 2లో

## ప్రభుత్వ ఉద్యోగులందరూ
# ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలి

- అవినీతి రహిత సమాజం నెలకొనాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు నిబద్ధతతో సేవలందిం చాలని విజిలెన్స్ వారోత్సవాల్లో కలెక్టర్‌తో సహా ఉద్యోగులు సత్యనిష్ఠ ప్రతిజ్ఞ, చేశారు ప్రతి ఉద్యోగి ప్రజలకు చేరువై నిజాయితీగా సేవ చేయాలి, అవినీతి రహిత సమాజం కోసం కలెక్టర్ పిలుపునిచ్చారు. విజి లెన్స్ అవగాహన వారోత్సవా లను నవంబరు 2వ తేదీ వరకు  నిర్వహణ, అవినీతికి తావు లేకుండా పారదర్శకతతో కూడిన సమర్థ పాలనే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ప్రజలకు చేరువై ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి నీతి నిజాయితీగా ఉంటూ, ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనంతో ఉండాలని నాగర్ కర్నూలు జిల్లాకలెక్టర్ సూచించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బందికి ప్రధాన సమావేశ మందిరంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని సత్యనిష్ఠ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ

మిగతా 2లో

## సత్వర పరిష్కారం చూపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)





అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరియు సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలి. ఈ పనులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను. అలాగే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పనులు నాణ్యతతో, శరవేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ప్రజలసమస్యలు పరిష్కరించడమే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా, సాదుల్లా, ఫక్రు ఖురేషి, దోమ పరమేశ్, సలీం, చర్ల శ్రీనివాసులు, మోయిాజ్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాషెద్ ఖాన్, ఖాజా పాషా, మునీర్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలి

(మొదటి పేజీ తరువాయి)



వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై క్విజ్ పోటీలు, వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, వీధి నాటకాలు, గ్రామసభలు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమగ్రత, పారదర్శకత జవాబుదారీతనాన్ని విధిగా విధుల్లో అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు మరింత చేరువై ప్రజల నమ్మకాన్ని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన పనిలో నిజాయితీగా ఉంటూ, ప్రజలకు నిస్వార్థ సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టరు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవినీతిని నిరోధించడంలో పౌరులందరూ భాగస్వాములు కావాలని ప్రోత్సహించడం, సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనం యొక్క సంస్కృతిని బలోపేతం చేయడం దీని ప్రధానలక్ష్యంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం%ూ% అక్టోబర్ 27 వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించే విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, విజిలెన్స్ అధికారులు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఏ సురేందర్ రెడ్డి, కే విజయ్ కుమార్ ఏడి అగ్రికల్చర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, రవాణా శాఖ ఇన్స్పెక్టర్ అవినాష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో సహస్రార్జున జయంతి వేడుకలు

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29న కార్తీక సప్తమి సహస్రార్జున జయంతి వేడుకలు స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎస్ కె సమాజ్ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎస్ ఎస్ కే సమాజ్ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ఉద్దాల ఉత్సవం

(మొదటి పేజీ తరువాయి)







కర్మాగారానికి తీసుకువచ్చారు అప్పంపల్లి గ్రామం నుంచి తలియకుండా తీసుకవచ్చి కర్మాగారంలో ఉంచి ప్రత్యేక పూజలు అనంతరం శ్రీ కురుమూర్తి స్వామి లక్ష్మీదేవి పాదుకలను చాటలో ఉంచారు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర చైర్మన్ సీతాదయాకర్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి సతీమణి లలిత శ్రీహరి ఎమ్మెల్యే సతీమణి జి కవిత జిఎంఆర్ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి హైకోర్టు న్యాయవాది బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందాడి సరోజ్ రెడ్డి అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప మాజీ జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము స్నేహ సిద్ధార్థ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జి భాస్కర్ రెడ్డి వట్టెం శివకుమార్ మాజీ ఎంపిటిసి మనోహర్ రెడ్డి పాదుకాలను ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు ఊక చెట్టు వాగు లో తిరునాళ్ల అనంతరం పాదుకలను మోచేతుల ఆధారంగా మేళా తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భారీ ఎత్తున బాణసంచ కాలుస్తూ భక్తులు ఊక చెట్టు వాగు గూండా తిరుమలాపూర్ గ్రామానికి చేరుకున్నాయి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి పాదుకాలను దర్శించుకున్నారు తిరుమలాపూర్ కు చేరుకోగానే మహిళలు ఘన స్వాగతం పలికారు గ్రామ శివారులోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ముద్దాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అక్కడ నుంచి దేవుడు చెరువు మీదుగా జాతర మైదానానికి ప్రత్యేక వాహనంలో చేరుకున్నాయి ఉద్దాల ను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు భక్తులు నెమలి కట్టలు పట్టుకొని మెడలో పూలమాలలు వేసుకొని గోవిందా గోవిందా కురుమూర్తి వాస గోవిందా అంటూ పాదాలను దర్శించుకున్నారు జాతర మైదానం అంతట భక్త పరవశంతో ఊగిపోయారు ఉద్దాలను తాకెందుకు భక్తులు పోటీపడ్డారు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చడంతో ఆ వెలుగులో ఉద్దాలు మెరిసిపోయాయి మైదానంలో ఉద్దాల ఊరేగింపు ప్రత్యేక వాహనం లో గుట్ట ముందు మూడుసార్లు ప్రదక్షణలు నిర్వహించారు అనంతరం శ్రీ కురుమూర్తి స్వామి వారి ఉద్దాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుమూర్తి స్వామి ఉద్దాలను కొండపై నున్న మండపానికి లక్ష్మీదేవి ఆలయానికి ఉద్దాలను చేర్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముక్కెర వంశీయులు శ్రీ రాంభూపాల్ ఆలయ చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డిప్రధాన అర్చకులు వెంకటయ్య ఆలయ సీనియర్ అసిస్టెంట్ శివానంద చారి జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ పాలక మండలి సభ్యులు నాగరాజు శేఖర్ కమలాకర్ భాస్కరాచారి ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

***గరుడ వాహనం పై శ్రీనివాసుడు..*** మంగళవారం ప్రధాన ఘట్టమైన శ్రీ కురుమూర్తి స్వామి వారి ఉద్దాల ఉత్సవం కార్యక్రమము నిర్వహించిన అనంతరము స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు స్వామివారి ప్రధానఆలయం రంగురంగుల రంగురంగుల పూలతో అలంకరించిన పల్లకి సేవలో శ్రీదేవి భూదేవి సమెతుడైన స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వర్ణ, భూషితుడైన స్వామివారిని గోవింద నామస్మరణతో పెద్ద పల్లకి సేవలో కాంచన గృహ నుంచి స్వామివారి పుష్కరణలో చక్ర స్నానము వరకు ఊరేగించారు భక్తులు స్వామివారిని కన్నులారా వీక్షించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి మాజీ చైర్మన్ ఎస్ ప్రతాప్ రెడ్డి పాలక మండలి సభ్యులు ఉంద్యాల శేఖర్ నాగరాజు కమలాకర్ భాస్కరాచారి ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ భక్తులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి త్రివేంధర్ రెడ్డి ప్రధాన అర్చకులు వెంకటయ్య అర్చకులు పాల్గొన్నారు

## పెద్దకొత్తపల్లిలో బస్టాండ్‌లో వర్షానికి తడుస్తున్న ప్రయాణికులు

### - అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్న రోడ్డు కాంట్రాక్టర్
### - మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు
### - బస్టాండ్‌ను నిర్మించేది ఎవరని చర్చించుకుంటున్న ప్రజలు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలో బస్టాండ్ లేక వాన పడితే నీళ్లలో తడిసి బస్సు ఎక్కే ప్రయాణికుల దుస్థితి! ప్రజలు రోజూ ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం మొదలు సాయంత్రం వరకూ బస్సు కోసం ఎదురు చూసే వృద్ధులు, విద్యార్థులు, మహిళలు వర్షం, చలిలో తడిసి వణుకుతున్నారు. వాన పడితే బస్సు కోసం నిలబడటమే కష్టంగా మారింది.ఎన్నికల సమయంలో బస్టాండ్ నిర్మిస్తామని హామీ ఇచ్చిన నాయకులు ఇప్పుడు ఎక్కడ?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ప్రభుత్వ అధికారుల నిర్లిప్తత కారణంగా ప్రజలు దైనందినంగా ఇబ్బందులు పడుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక ఆశ్రయం కోసం పాత చెట్ల కింద, షాపుల ముందర నిలబడటం తప్ప మరే దారి లేదు అంటున్నారు ప్రయాణికులు. మండల కేంద్రానికి వచ్చే వందలాది మంది వర్షం నీటిలో తడిసి, బస్సులో ఎక్కి ప్రయాణం కొనసాగించాల్సి వస్తోంది. ప్రజలు ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ఇంకెన్ని రోజులు వర్షంలో తడవాలి? ఎప్పుడు బస్టాండ్ వస్తుంది? అని ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భారత్ ఆన్న శుద్ధి పాదయాత్ర వ్యవస్థాపక అధ్యక్షుడికి సన్మానం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** భారత్ శు ద్ధి పాదయాత్ర గౌరవ త్యాగి నారాయణపేట సందర్శన సందర్భంగా మంగళవారం శ్రీమద్ భగవద్ గీత ప్రవచన కార్యక్రమానికి విశిష్టా అతిథిగా విచ్చేసి ప్రవచనకర్త శ్రీ దామరగిద్ద రవీందర్ నాథ్ గ తన స్వహస్తాలతో సన్మానించి కార్యక్రమాన్ని ప్రశంసించారు ఈ సందర్భంగా వారిని కార్యక్రమా నిర్వాహక బృందం ప్రత్యేకంగా సన్మానించి వారి యాత్ర ఉద్దేశాన్ని వారి మాటల్లోనే విని దేశానికి ఆయాత్ర ఎంతో మేలు చేస్తుందని దేశంలో ఇప్పటికే జంక్ ఫుడ్ మరియు రసాయన లు ఫర్టిలైజర్లు తో పంటలు పండిస్తున్న రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు మనిషి ఆరోగ్యంగా తన ఆయుష్షును నూటికి నూరు శాతం జీవించి ఉండాలంటే మంచి ఆహారం తీసుకుంటేనే సాధ్యమవుతుందని , ఇలాంటి ఆరోగ్యపూ ఆహారపు అలవాట్ల గురించి చాలా చక్కగా వివరించారు. వారితో పాటు ముఖ్య అతిథులుగా జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జయచంద్రమోహన్ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పట్ల అవగాహన పెంచుకొని అలవాటు చేసుకోవడమే మనమంచి ఆరోగ్యానికి మార్గమని మాట్లాడరు. అదేవిధంగా డాక్టర్ సాయి బాబా గారు మాట్లాడుతూ సర్వకాలాలకు అనుగుణంగా సర్వ సమస్యలకు సమాధానంగా భగవద్గీత ప్రతి ఒక్కరి తలరాత రాస్తుందని, ప్రతి హిందూ ఇంట్లో భగవద్గీత పుస్తకం ఉండాలని, ఉండటం మాత్రమే కాదు రోజు ఒక శ్లోకం చదివి కుటుంబ సభ్యులందరికీ వివరించాలని ఇది ప్రస్తుత అవసరమని నొక్కి వక్కానించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ మంచి ఆహారంతో పాటు మంచి మంచినీరు కూడా ప్రతి మనిషికి అవసరమని నీటి మంచి నీటి వాడకం కూడా సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని తెలిపారు మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్ పైన తెలిపిన విశిష్ట అతిథులకు ముఖ్య అతిథులకు వింజమూర్ జగదీష్ బాలాజీ గౌడ్ కలవల రాజేష్ తదితరులు శాలువాలతో సన్మానించగా, విశిష్ట ముఖ్య అతిథి ప్రత్యేకంగా ప్రవచనకర్త దామరగిద్ద రవీంద్రనాథ్ ను సన్మానించారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈవో



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి పరిశీలన చేసి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పాఠశాలలో నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని నీటి సమస్యను తీర్చాలని డీఈవో దృష్టికి విద్యార్థులు తీసుకువెళ్లారు. పాఠశాల ఆవరణలో నిలిచిన డ్రైనేజీ వాటర్ ను క్లీన్ చేయించాలని, పాఠశాలలోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు తెలపడంతో పాఠశాల ప్రవారి గోడ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, విద్యార్థుల రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని డిఈఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి,ఎంఈఓ జనార్ధన్, మాజీ ఎంపిటిసి బాలయ్య పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ టీంకి ఎంపికైన సిద్దు రాథోడ్‌కి ఘన సన్మానం



**గద్వాల్ సూర్యన్యూస్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల జోగులాంబ గద్వాల జిల్లా వీరాపురంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రాత్లావత్ సిద్దు రాథోడ్ మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ టీం కి ఎంపిక కావడం జరిగింది అని ప్రిన్సిపాల్ కె. రాజు హర్షం వ్యక్తం చేసారు . మహబూబ్నగర్ జిల్లా లో రాజాపూర్ మండలంలో పల్లు గుట్ట తండా గ్రామానికి చెందిన అంబర్ సింగ్ మరియు సరోజ యొక్క కుమారుడు రాత్లావత్ సిద్దు. జాతీయ స్థాయికి ఎంపిక అయినా సిద్దుని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి విద్యార్థి సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ కల్పించే అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అన్నారు. సిద్దు ఒక మారుమూల తండా అని,చాలా కష్టపడి జాతీయ స్థాయి కి ఎదిగారని ప్రిన్సిపాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె రాజు ఉపాధ్యాయులు రామ్మూర్తి, కళ్యాణి, జ్యోతిలక్ష్మి, ప్రేమ్ కుమార్, భీమేష్, మసూద్, సూర్యనారాయణ, అయ్యలస్వామి, అశోక్, ఆంజనేయులు మరియు వ్యాయమ ఉపాధ్యాయుడు భరత్ పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మవద్దు

### - పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి



**మాగనూర్ సూర్యన్యూస్:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన  కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని గురురావ్ లింగంపల్లిలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్  రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2, 369 లను ప్రభుత్వం కేటాయించిన్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం సన్నవడ్లకు క్వింటాలకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు వరి కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలను పాటించాలని పలు సూచనలు సలహాలు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు, ఐకెపి సిసి చిన్న కురుమన్న, వివో లు అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి కృష్ణమ్మ, కోశాధికారి రాధా, విఓఎ రామలింగమ్మ, బాబు, విష్ణు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**- బాల్య వివాహాలు చేసేందుకు సన్నద్ధం అవుతున్నా కేసులు పెట్టాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**మహబూబ్‌నగర్ (వనపర్తి) సూర్యప్రతినిధి:** వనపర్తి జిల్లాలో బాల్యవివా హాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జిల్లా స్థాయి బాలల పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.  ఇందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బందితో పాటు పోలీస్ అధికారులు, విద్యా, వైద్యం, సంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.  ప్రతినెల ప్రతి మండలము గ్రామంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలని అందులో పూజారులను, కుల పెద్దలను, ప్రజలను పిలిపించి బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరంగా చెప్పాలని, ఒకవేళ బాల్య వివాహాలు చేస్తే కేసు పెట్టీ తీసుకునే తదుపరి చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పోలీస్, ఉపాధ్యాయులు, రెవెన్యూ తదితర సిబ్బంది బాల్య వివాహాలు అరికట్టడానికి కలిసికట్టుగా పనిచేస్తే ఫలితాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా బడి మానేసిన అమ్మాయిలను గుర్తించాలని వారితో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు తప్పకుండా మాట్లాడి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాల్య వివాహానికి సహకరించే ప్రతి ఒక్కరి పైకేసు నమోదు చేయడం జరుగుతుందనీ వారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. మధ్యలో  చదువు మానేసిన ప్రతి అమ్మాయిని గుర్తించి వారిని కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.  ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 36 బాల్య వివాహాలు జరుగకుండా ఆపి బాధ్యుల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, డి.సి.పి. ఒ రాంబాబు, జిల్లా అధికారులు, సి.ఐ.లు, సి.డి.పి.ఒలు, సూపర్వైజర్లు, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, మహిళా సంఘాల అధ్యక్షులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదల నివారణకు - విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలు

**- స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ పిటీషన్ ఎంక్వైరీలో భాగంగా గ్రామాల సందర్శన తప్పనిసరి**

**- నెలవారి నేర సమీక్ష  సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకి విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటును ఏర్పాటు చెయ్యాలని, ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూడా పిటిషన్ ఎంక్వైరీలో భాగంగా గ్రామాలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం  జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని, పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని, బాధితులందరినీ ఒకే విధంగా చూడాలని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో  నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరాతీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ  ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్  అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల  గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు  సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని,  అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా  నేషనల్ హైవే- 44 ను కవర్ చేస్తున్న పోలీస్ స్టేషన్ లు అన్ని విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్‌స్టేషన్‌ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ. మొగిలయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్  రవి, సిఐ గద్వాల్ శ్రీను , సిఐ అలంపూర్ రవి బాబు, సిఐ  శాంతినగర్ టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, డిసిఆర్బి  ఎస్సై బి. స్వాతి,  మరియు ఐటీ కోర్ ఎస్సై సుకుర్, డిసిఆర్బి, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**కల్వకుర్తి సూర్యన్యూస్:** స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకులు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు నాయకులు తాటికొండ ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు, గత సంవత్సర బడ్జెట్‌లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని మండిపడ్డారు, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతంవాటి బడ్జెట్లో 12-13 శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90 శాతం మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బిసి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు. సుమారు 8600 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు



దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ విషయంలో స్పందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ బృంగిఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్, నగర సంయుక్త కార్యదర్శి హరి కృష్ణ, శివరాం, శ్రీకాంత్, మోహన్, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
29 అక్టోబరు 2025

## ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలిచిన పుట్టచరణి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మరికల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి, రాములు దంపతుల కుమార్తె పుట్ట చరణి నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్ సీటు సాధించి,మరికల్ గ్రామం నుంచి ఎప్పుడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా ఎంబీబీఎస్ సీటు సాధించిన చరణి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. తల్లిదండ్రుల కష్టసుఖాలను గుర్తించి, స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణగా చదువుకుని విజయాన్ని సాధించిన చరణిని మండల ప్రజలు, గ్రామ పెద్దలు, నాయకులు హృదయపూర్వకంగా అభినందించారు. కూతురు విజయంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామస్థులు చరణిని ఆదర్శంగా తీసుకొని మరికల్ యువత చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ



**కృష్ణ సూర్య న్యూస్** : మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా ఎన్. కిషోర్ కుమార్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి ఇంచార్జీ ఎంపీడీవో గా కొనసాగుతూ వచ్చారు. అనంతరం గ్రూప్ 1 పోటీ పరీక్షలో సత్తా చాటి అత్యుత్తమ ర్యాంకుతో ఎంపీడీవో గా ఎంపికై కృష్ణ మండల ఎంపీడీవో గా కిషోర్ కుమార్ నియామకమై నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ఆనంతరం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండల ప్రజాప్రతినిధులు ,వివిధ రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరూ మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఆనంతరం ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీవో ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు శంకరప్ప, ఆంజనేయులు, మహేష్,రాజు,నర్సిములు, రవికుమార్, ఇంచార్జీ ఎపీఓ గౌస్, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

### - మండల విద్యాధికారి శంకర్ నాయక్



**కోస్గి సూర్యన్యూస్:** పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పచ్చదనం పరిశుభ్రత కొరకు పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి తరగతి లో వుండే విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల లో వుండే విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ లో పొందుపర్చాలని అన్నారు.అదే విదంగా డ్రాపౌట్స్ విద్యార్థుల వివరాలను,పదవ తరగతి తరువాత వారు ఎక్కడ చదువుతున్నారనే విషయాలను తెలియజేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.యూ డైస్ లోని నిబంధనలను ప్రకారం ప్రధానోపాధ్యాయులు అందరూ మద్యాహ్నభోజన వివరాలు,హాజరు శాతం మూల్యాంకనం తరువాత విద్యార్థుల మార్కుల వివరాలను వెబ్ సైట్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు.ఆపార్ ఐడి,యూ డైస్, డ్రాపౌట్స్ నమోదు వేగవంతం చేయాలని ఆయన సూచించారు.డ్రాపౌట్స్ ను తగిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ, రామ శర్మ,వినోద కుమారి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం వ్యాధి గ్రాస్తులకు రెటినోపతి వల్ల అంధత్వం వస్తుంది




**మహబూబ్‌నగర్ (వనపర్తి) సూర్యప్రతినిధి:** రెటినోపతి అనే వ్యాధి మధుమేహం వ్యాధిగ్రస్తులకు సోకి క్రమంగా అందత్వం వచ్చే ప్రమాదం ఉంటుందని అందువల్ల ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి వైద్యము చేయడం ద్వారా నివారించవచ్చని అందుకు మెడికల్ కళాశాల ఆప్తాలమాలజీ డిపార్ట్మెంట్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా 100 రోజుల స్క్రీనింగ్ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ కళాశాల ఆప్తాల మాల జి డిపార్ట్మెంట్ ఇన్చార్జితో రెటినోపతి వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు. ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు రెటినోస్కోపీ అనే అత్యాధునిక సాంకేతిక పరికరాన్ని వనపర్తి జిల్లాకు అవసరమైన మేరకు కొనుగోలు చేసి నవంబర్ 14 నుండి 100 రోజులపాటు పి.హెచ్.సి వారిగా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ఇంటింటికి తిరిగి మధుమేహం వ్యాధిగ్రస్తులకు రెటినోపతి వైద్య పరీక్షలు నిర్వహించాలని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. గత సంవత్సరంలో జిల్లాలోని ఇంటింటికి వెళ్లి 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, వారందరికీ ఒక షెడ్యూల్ ప్రకారం గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇందులో పాజిటివ్ వచ్చినవారికి గుర్తించి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అవసరమైన వారికి సరోజినీ హాస్పిటల్ లేదా ఎల్వీ ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు సిఫారసు చేయాలని సూచించారు. ఇందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేసి వనపర్తి జిల్లాలో ఏ ఒక్కరూ రెటినోపతి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. జిల్లా మెడికల్ కళాశాల ఆప్తల్ మాలజీ విభాగము మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఈ వంద రోజుల వైద్య పరీక్షల కార్యాచరణ ప్రక్రియ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, నోడల్ అధికారి డాక్టర్ రియాశ్రీ, ఆప్తాలమాలజీ హెచ్.ఓ. డి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదవండి





**మహమ్మదాబాద్ సూర్యన్యూస్:** పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నారు కాబట్టి శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు తెలిపిన జిల్లావెటర్నరీ జాయింట్ డైరెక్టర్ మండల్ స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ గౌడ్. మంగళవారం నాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్టల్స్‌లోని స్టోర్ రూమ్,స్టాక్ రిజిస్టర్,మెడికల్ చెక్ అప్ రిజిస్టర్,టెస్టింగ్ రిజిస్టర్స్, పరిశీలించారు, వంట రూమ్‌లోని బియ్యాన్ని కూరగాయలను పరిశీలించారు,అలాగే లెట్రిన్ బాత్రూంలని పరిశీలించి విద్యార్థులకు వాసన రాకుండా మూత్రశాలలను శు భ్రపరచాలని హాస్టల్ సిబ్బందికి తెలిపారు, విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారి మరియు ప్రిన్సిపల్ పద్మ,కు తెలిపారు,ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు మంచిగా చదువుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, డిటిడిఓ జనార్దన్ విద్యార్థులకు తెలిపారు, విద్యార్థులు ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదువుకోవాలని అన్నారు, ఆశ్రమ పాఠశాలలో వారంలో రెండుసార్లు చికెన్ అందిస్తున్నారా.లేదా అని విద్యార్థులని అడుగగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు, వసతి గృహాన్ని పాఠశాలని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేందుకు ధర్నాలు



**పెబ్బేరు. సూర్యన్యూస్:** తమ ఉనికిని కాపాడుకునేందుకు ధర్నాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తోందని పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. ఇటీవల మున్సిపల్ అధికారులు, పెబ్బేరు కాంగ్రెస్ నాయకులతో భేటీ అయిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఈ నెల 29 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తారని ప్రకటించడంతో ఎక్కడ తమ ఉనికి పోతుందోనన్న భయంతో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనులు బీఆర్ఎస్ పాలకవర్గం ఉన్న సమయంలోనే ప్రారంభమయ్యాయి. నిధులు ఉండి, టెండర్ల ప్రకియ పూర్తయినా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారని అన్నారు. బాధితుల ఇండ్లను నిర్దక్షిణ్యంగా కూలగొట్టారు.. రహదారి విస్తరణకు అడ్డుగా తమ పార్టీ వాళ్ల ఇళ్లను మాత్రం తొలగించలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిపై దుమ్మెత్తి పోస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు ఏయించుకోలేక పోయారని వాపోయారు. మేఘా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సంత్సరం లోపే పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలకవర్గం మున్సిపాలిటీలో మిగులుగా ఉన్న రూ.4 కోట్లను దుర్వినియోగం చేసి స్వప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనంతగా వనపర్తిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డు పడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తోమాలపల్లి వద్ద స్థలం కేటాయించి నిర్మాణానికి పూనుకున్నారని చెప్పారు. అదేవిధంగా పట్టణ శివారులోని సర్వే నం. 162లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే పెట్రోల్ బంకును ప్రారంభించనున్నారని అన్నారు. పెబ్బేరు పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులను విడుదల చేశారని, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ కోసం ఆ నిధులను వినియోగించనున్నారని చెప్పారు. ఇవన్నీ చేస్తుంటే పెబ్బేరు అభివృద్ధిని పట్టించుకోవడంలేదని స్థానిక ఎన్నికల స్టంట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గు చేటుగా ఉందని విమర్శించారు. ప్రజలు నవ్వుతున్నారని వారి ధోరణిని మార్చుకోవాలని హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకట్రాములు యాదవ్, నాయకులు యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల మండలం నూతన ఎంపీడీవో శైలజ శైలజ



**గద్వాల సూర్య న్యూస్ :** మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గద్వాల మండలం నూతన ఎంపీడీవో డాక్టర్ శైలజ బాధ్యత స్వీకరించిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న విద్యాసంస్థల బంద్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడాన్ని నిరసిస్తూ ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం బకాయిపడినఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల మొత్తాన్ని విడు దల చేయాలని అక్టోబరు 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు. నా రాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలల యాజమాన్యాలు సహకరిం చాలని, విద్యార్థులు బందులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల్ కార్యదర్శి మహేష్ యాదవ్ జిల్లా కమిటీ మెంబర్ వెంకటేష్. విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కున్సికి ఆదిత్య పరాశ్రీ స్వామిజీ రాక



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సి లో వెలసిన శ్రీ బనద ఎల్లమ్మ దేవి అమ్మవారి నూతన మందిర శిలా నిర్మాణ పూజ కార్యక్రమాలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బీజ్వార్ అంబాత్రయ క్షేత్ర శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి పాల్గొని స్వామి చేతుల మీదుగా మందిర శిలా నిర్మాణానికి అంకురా ర్పణ, ప్రత్యేకపూజలు నిర్వహించి నిర్మాణపనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం కృష్ణ శిలాలతో సుమారు 18 స్తంబాలు వివిధ రకాల అలంకరణలతో రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలన్ని కోరారు.

## గ్రామపంచాయతీకి మా తాతల పేరు పెట్టాలి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గ్రామపం చాయతీ కార్యాలయా నికి మా తాతల పేరు పెట్టాలంటున్నాడు మనవడు యువనా యకుడు జైపాల్ యాదవ్.మండల పరిధి లోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించడం జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ గ్రామ పంచాయతీకి స్థలాన్ని గ్రామానికి చెందిన బడుగుల బాలప్ప,బుచ్చప్పల వారసులు దాదాపు 250గజాల భూమిని దానంగా ఇవ్వడం జరిగింది. దాదాపు ఈ స్థలం విలువ ప్రస్తుత రూ.11లక్షల వరకు ఉంటుందని,మా తాతల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ కార్యాలయానికి మా తాతల పేరును పెట్టాలంటున్నాడు మనవడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జైపాల్ యాదవ్.

# స్థానిక ఎన్నికలు : సగం పాలన... సగం నిరీక్షణ!



**ఊట్కూర్ సూర్యన్యూస్:** రాష్ట్రంలో స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామీణ పాలన గాడి తప్పింది. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 22 నెలలు గడుస్తుండగా, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు తమ పదవీకాలాన్ని ముగించి ఇప్పటికే 20 నెలలు దాటిపోయింది. అయితే కొత్త ఎన్నికల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. రేపే ఎన్నికలు వస్తున్నాయి, సిద్ధంగా ఉండండి అనే రాజకీయ మాటలు వినిపిస్తూనే ఉన్నా, వాస్తవంగా ఎన్నికలు మాత్రం ఎప్పుడనే అనిశ్చితి కొనసాగుతోంది. జీవో 9తో ఆశలు %-% హైకోర్టు తీర్పుతో వాయిదా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 స్థానిక సంస్థల ఎన్నికలపై ఆశలు రేకెత్తించింది. కానీ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనే హైకోర్టు తీర్పు కారణంగా ఆ ఆశలు అడియాశలయ్యాయి. దీంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించలేకపోయింది. రాబోయే నెలల్లో ఎన్నికలు జరిగినా కొత్తగా ఎన్నికయ్యే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు సగం కాలం ప్రస్తుత ప్రభుత్వంలో, మిగిలిన సగం 2028లో ఏర్పడే కొత్త ప్రభుత్వంలో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని విశ్లేషకుల అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామాల్లో పరిపాలన దారితప్పింది. పారిశుద్ధ్యం లోపించింది, వీధి దీపాలు వెలగడం లేదు, దోమల నివారణకు ఫాగింగ్ దిక్కులేదు, కాలువలు మురికిగా ఉన్నాయి, మొక్కలు నాటే కార్యక్రమాలు నిలిచిపోయాయి, రోడ్లు పిచ్చిమొక్కలు, తుమ్మలతో కప్పబడ్డాయి. కార్యదర్శులు నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామస్థాయి నిర్ణయాలు తీసుకునే అధికారులే లేకపోవడంతో పరిపాలన స్తబ్ధమైపోయింది. ఇక కొందరు చిన్నచితక నాయకులు నేనే పెద్దమనిషి అనే భావనతో గ్రామాల్లో బోడి పెత్తనం ప్రదర్శిస్తున్నారు. పనిచేయని వారు పేరుతోనే ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలు నిత్య సమస్యలకు పరిష్కారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానిక ప్రజాప్రతినిధులు లేకుండా గ్రామ పాలన సాగించడం అసాధ్యమని మరోసారి స్పష్టమైంది. ప్రజాస్వామ్య పునాది అయిన పంచాయతీ రాజ్ వ్యవస్థను బలహీనపరచడం వల్ల అభివృద్ధి దిశ తప్పుతోంది. ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి గ్రామాల పరిపాలనకు కొత్త ఊపుని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# అయిజ జమ్ములమ్మ ఆలయంలో చోరీ

**- అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం**

**- వరుస ఘటనలు, ఆలయాలకు రక్షణ కరువు, పర్యవేక్షణ లోపంపై తీవ్ర విమర్శలు**





**ఐజ సూర్య న్యూస్ :** స్థానిక అయిజ పట్టణంలో ఊరి చివరన కొలువై ఉన్న చారిత్రక జమ్ములమ్మ ఆలయంలో జరిగిన చోరీ (దొంగతనం) సంఘటన కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు ఆలయంలోని విలువైన సామాగ్రిని దోచుకెళ్లడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారికి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించిన చీరలను కూడా దుండగులు వదలకుండా ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఈ చోరీ సంఘటనతో స్థానిక భక్తులు, ప్రజలు అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతు న్నారు. ముఖ్యంగా ఆలయాలకు రక్షణ కల్పించడంలో, సరైన పర్యవేక్షణ చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. ఊరి చివర ఉన్న ఆలయాలకు కనీసం రాత్రి పూట కాపలా కూడా పెట్టడం లేదు. సీసీ కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణలో కూడా తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆలయాలపై సరైన పర్యవేక్షణ కల్పించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పదే పదే పునరావృతం అవుతున్నాయి. ఈ జమ్ములమ్మ ఆలయంలో జరిగిన చోరీ దీనికి నిదర్శనం అని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో కూడా పలు ఆలయాల్లో చోరీ సంఘటనలు జరిగాయని, వాటిపై కూడా అధికారులు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని స్థానికులు గుర్తు చేశారు. అధికారులు స్పందించి ఉంటే, ఈ రోజు జమ్ములమ్మ ఆలయంలో చోరీ జరిగి ఉండేది కాదని వారు వాపోయారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, ఆలయాల రక్షణ కోసం పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఊరి చివరన ఉన్న ఆలయాలకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేయాలని భక్తులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను త్వరగా పట్టుకోవాలని, దోచుకెళ్లిన సామాగ్రిని ఆలయానికి తిరిగి అప్పగించాలని భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆలయాలపై నిర్లక్ష్యం వీడి, ఆలయాలకు సరైన పర్యవేక్షణ, రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే, భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి ఘటనలు మరిన్ని చోటుచేసుకునే ప్రమాదం ఉంది.

# భారీ వర్షాల ప్రభావంతో పత్తి కొనుగోలులో అంతరాయం

**- తేమ శాతం అధికంగా రావడంతో వెన్నకి పంపుతున్న సిసిఐ అధికారులు**





**ఉండవెల్లి సూర్య న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల ప్రభావం వల్ల సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు అంతరాయం ఏర్పడుతుంది. పత్తి అమ్ముకోవడానికి రైతులు స్లాబుబుక్ చేసుకున్న వాతావరణ సహకరించకపో వడంతో అటు ధికారులు ఇటు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని శ్రీ వరసిద్ధి కాటన్ మిల్లు లో సీసీ ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టడంలో సీసీ ఐ అధికారులు నిర్లక్ష్యం తో వ్యవహరించారు. దూర ప్రాంతాల నుంచి రైతులు పత్తి వాహనాలతో తీసుకొని వచ్చిన 12% తేమ కన్నా అధికంగా ఉండడంతో పతివాహనాలను వెనక్కి తిరిగి పంపించారు. రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఏమి చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇంటికెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్కెటింగ్ వ్యవసాయ ఉన్నతాధికారులున్న ప్రయోజనం లేని పరిస్థితి ఏర్పడింది. బయట దళారులకు అమ్ముకోలేక నష్టాలు పాలవుతున్న రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తేమ శాతం లేదని వెనక్కి పంపడము రైతుని అవమానపరచడమే నాన్నే నిమర్శలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఎస్వీ సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు వర్షాల ప్రభావం వల్ల రైతుల ఇబ్బందు లు పడకుండా నష్టం జరగకుండా చూడాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మార్కెటింగ్ జిల్లా సహాయ అధికారి పుష్పతమ్మ రైతుల ఇబ్బందు లేకుండా చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులకి ఆదేశాలు జారీ చేశారు. మ్యాక్రస్ 12% లోపు వచ్చిన పత్తి వాహనాలను కొనుగోలు జరిపారు. వాహనాలను రోడ్డుపై ఆపకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. రైతుల వర్షాలు కురుస్తున్నందున పత్తి కొనుగోలు అంతరాయం ఏర్పడుతున్నందున తొలగించేందుకు తదుపరి అనంతరం కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు

## నేడు చెరువులలో చేప పిల్లల పంపిణీ

**దామరగిద్ద సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నేడు మండల పరిధిలోని ఆశన్ పల్లి ఊర చెరువు, లక్ష్మి పూర్ - నాగమ్మ చెరువు, పిడం పల్లి- పార్ల చెరువు, చాకల్ వాని పల్లి- ఊర చెరువు, లోకుర్తి- ఊర చెరువు,మల్రెడ్డిపల్లి- దేశాయ్ చెరువు మరియు దామరగిద్ద- నాగమ్మ చెరువు లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఉంటుంది.కావున సంఘ సభ్యులు ,మత్స్యకారులు తప్పుకుండా హాజరుకావాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా వివిధ పోటీలు : వెంకటేష్ శెట్టి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్వామి వివేకానంద జయంతినీ పురస్క రించుకొని యువతలోని ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏటా యువజనోత్సవాలు నిర్వహిస్తోందనీ జిల్లా క్రీడలు యువజన శాఖా అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు.. ఇందులో భాగంగానే రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ సంవత్సరానికి ఉత్సవాలు నిర్వహిం చేందుకు జిల్లా అధికారులు సన్నద్ధ మవుతున్నారనారు. నారాయణ పేట పట్టణంలో నవంబర్ 5న ఎస్ ఆర్ గార్డెన్ లో యువతకు వివిధ రకాల పోటిలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ఈ పోటీల్లో 15 ఏళ్ల నుంచి 29 సంవత్సరాల లోపు వయసున్న వారంతా పాల్గొనవచ్చనీ తెలిపారు.. ఇక్కడ ప్రతిభ చాటితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిం చేందుకు అవకాశం కల్పి స్తారన్నారు.పోటీల్లో పాల్గొనే వారు ఆయా జిల్లాల యువజన, క్రీడల శాఖ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జానపద నృత్యాల పోటీ అందులో పది మంది సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలనీ తెలిపారు. వీరు 15 నిమిషాల పాటు జానపద నృత్య ప్రదర్శన చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యక్షంగా పాడిన పాటలకు నృత్యం చేయాల్సి ఉంటుందనీ తెలిపారు. ఈ బృందంలో జానపద పాటలు మాత్రమే పాడాలనీ 7 నిమి షాల వ్యవధి ఉంటుందనీ సూచించారు.ఇంకా కవితా రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ పోటీలో గంట వ్యవధిలో 500 పదాల్లో ఏదైనా ఒక సామాజిక అంశాన్ని కవిత్వంగా రాయాలనీ తెలిపారు.అలాగే పెయింటింగ్ పోటీలు ఉంటాయని ఒక్కో అభ్యర్థి ఒక పోస్టర్ వేయడా నికి అర్హులనీ నచ్చిన ఇతివృత్తంపై ఏ3 పేపర్పై 90 నిమిషాల వ్యవధిలో 'నషా ముక్త యువ' లేదా హెల్దీ లైఫ్ స్టైల్ అనే అంశా లపై పెయింటింగ్ వేయాల్సి ఉంటుందనీ సూచించారు. వక్తృత్వ పోటీలలో పాల్గొనేవారు ఎంపిక చేసిన అంశంపైహిందీ, ఇంగ్లిషులో మూడు నిమిషాలు మించ కుండా మాట్లాడాల్సి ఉంటుందనీ తెలిపారు. జిల్లాలోని యువకులు అందరు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.

## కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు ప్రభుత్వ శాఖ ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో,అవినీతి రహితంగా,పారదర్శకంగా అందించాలని సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. "విజిలెన్స్ - అందరి బాధ్యత" అనేది ఉద్యోగుల గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి శాఖ ఉద్యోగి తన శాఖ పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయాశాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి. ఆనంద్ కుమార్, ప్రాంతీయ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ అధికారి, హైద్రాబాద్ సిటీ 2 యూనిట్, విజిలెన్స్ డి.ఎస్.పి. శ్రీనివాస రావు, ఆర్.డి.ఓ నవీన్, విజిలెన్స్ తహశీల్దార్ రాజశేఖర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన

- 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం
- లక్షల కొద్ది పుస్తకాలు అందుబాటులో ఉంచుతాం
- ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు
- ప్రత్యేక తరగతులు నిర్వహించుట కోసం ప్రత్యేక హాల్స్ నిర్మాణం
- అన్ని వయసుల వారికి ఉపయోగపడే విధంగా విజ్ఞాన కేంద్రం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రాంగణంలో సిడిఎంఎ నిధులు 10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికిఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించారని, ఇలాంటి మంచి వాతావరణంలో అత్యున్నతమైన ప్రదేశంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఒక నాలెడ్జ్ సెంటర్ పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అందుకు ఎంతో శ్రమించామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇప్పటివరకు ఎన్నో శంకుస్థాపనలు చేయడం జరిగిందని, కానీ ఈరోజు శంకుస్థాపన చేసినంత ఆనందం ఇప్పటి వరకు తనకు ఎప్పుడు కలగలేదని అన్నారు. అన్ని వయస్సుల వారికి ఉపయోగపడే విధంగా విజ్ఞాన కేంద్రం తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. పూలే ఆదర్శ దంపతులను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించుట కోసం హాల్స్ నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత




మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరెందర్ రాజు, సిజే బెనహార్, శ్రీనివాస్ యాదవ్, నవనీత, ఫయాజ్, పీర్ మహ్మద్ సాదిక్, చర్ల శ్రీనివాసులు, జహీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

- ఈనెల 30వ తేదీన జరిగే డిగ్రీ%డ%పీజీ, ఇంజనీరింగ్, యూనివర్సిటీల రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి
- సిఎం యింటిని ముట్టడిస్తాం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో వాసవి డిగ్రీ కళాశాల ముందు మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, యాజమాన్యాలకు రావాల్సిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిందిగా బంద్ కార్యక్రమం నిర్వహించబో తున్నాం అని తెలియచేశారు. గత ఆరు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్లో ఉన్నావని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేస్తారని హామీ ఇచ్చి ప్రస్తుతం హామీని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డిగ్రీ అండ్ పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, ప్రభుత్వ యూనివర్సిటీల కళాశాలలు ఎస్ఎఫ్ఐ నిర్వహించే రాష్ట్ర విద్యా సంస్థల బంద్‌ను మద్దతు తెలుపవలసిందిగా యజమాన్యాయలను విద్యార్థిని, విద్యార్థులను ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని,విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని దీని ద్వారా చదువులకు విద్యార్థులు దూరమయ్యే స్థితి వస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగా మాత్రమే మిగిలిపోతుందని హామీలను నెరవేర్చడంలో ఎక్కడ కూడా కనబడడం లేదని విద్యార్థులు , యువత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లకు మాత్రమే అవసరం వస్తారా అని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ రాక చదువులు సందిగ్ధంలో ఉంటే మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా వందలాది కోట్లు ఇస్తాను సారంగా ఖర్చు పెట్టుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈ బంద్ ద్వారా అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల మరియు కళాశాల యజమాన్యల బాధల్ని కష్టాల్ని చూసి వారికి రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు కోరారు. సీఎంరేవంత్ రెడ్డి ఇంటిని లక్షలాది విద్యార్థులుగా ముట్టడిస్తాం అని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ ,నాయకులు జ్ఞాపిక ,బాలకృష్ణ ,బన్నీ ,మణికంఠ ,నందు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగూడెం తాండకు విద్యుత్తు లైన్ ఏర్పాటు కోసం పనులు ప్రారంభించండి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**మహబూబ్ నగర్ ,వనపర్తి సూర్య ప్రతినిధి:** వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు త్వరతగతిన పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా లైన్ ఏర్పాటు విషయంపై డీఎఫ్ఓ అరవింద్ ప్రసాద్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు అవసరమయ్యే స్థలం గురించి అధికారులు చేసిన సర్వే నివేదికను పరిశీలించారు. ఇందుకోసం మొత్తం 1526 మీటర్ల అటవీ భూమి అవసరం పడుతుందని సర్వే నివేదికలో పేర్కొనగా, ఇందుకు కమిటీ ఆమోదం తెలిపింది అని చెప్పారు. ఇక విద్యుత్ లైన్ వేసేందుకు కమిటీ నుంచి లైన్ క్లియర్ అయినట్లు చెప్పారు. ఇక వెంటనే పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు త్వరతగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. అయితే లైను ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ అధికారులు అవసరం మేరకే ఒక పద్ధతి ప్రకారం కొమ్మలను తొలగించాలని కలెక్టర్ సూచించారు. కొమ్మలను తొలగించే ముందు అటవీ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా, వనపర్తి మండలం పరిధిలోని సవాయిగూడెం



గ్రామ చెరువుకు నీటి సరఫరా చేసేందుకు కాలువ నిర్మాణం గురించి నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకోసం కావాల్సిన అటవీ స్థలం గురించి పర్వేష్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. వెంటనే సవాయిగూడెం చెరువుకు నీరు అందించేందుకు కాల్వ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా గ్రామంలో పంట అవసరాలకు సాగునీటిని అందించడం సులభతరం అవుతుందని తెలియజేశారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, నీటిపారుదల శాఖ అధికారి మధు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖర్, ఇ సెక్షన్ సూపర్డెంట్ సునీత, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లా క్లబ్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి గారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వారికి భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా సన్మానించారు.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ,సౌమ్యుడు వివాహ రహితుడిగా పేరు పొందిన నాయకుడు నాగేశ్వర్ రెడ్డి అనియ్ కొనియాడారు. వారికి క్లబ్ అధ్యక్షులుగా అవకాశం రావడం సంతోషకరమని కొనియాడారు .ఈ అవకాశాన్ని వినియోగించుకుని మరింత గుర్తింపు తీసుకువస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పద్మజా రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ,జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి ,సీనియర్ నాయకులు కే రాములు, పాండురంగారెడ్డి అచ్చుగట్ల అంజయ్య , కె సతీష్ కుమార్, సంపత్ కుమార్, శివకుమార్,తిరుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్ ,దోమ లక్ష్మీనారాయణ, కరుణాకర్ రెడ్డి,జయశ్రీ ,వేణమ్మ ,వెంకటేశ్వరమ్మ, బాల్లీశ్వరి పాల్గొన్నారు.

## అచ్చంపేట రెండవ పట్టణ ఎస్ఐగా సుధీర్ కుమార్



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణ రెండో సుధీర్ కుమార్ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేసిన ఆయన ఉద్యోగోన్నతి పై అచ్చంపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్ర పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.

## అడ్డాకులలో అవినీతి నిర్మూలన పై అవగాహన



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల టోల్ ప్లాజా ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం అవినీతి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినీతి నిర్మూలనకు విద్యార్థులు పాటుపడాలని సమగ్రతా ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టోల్ ప్లాజా సిబ్బంది సురేందర్ రెడ్డి, రఘునందన్ గౌడ్, అంజద్ అలీ, నాగరాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన వారికి మిల్లర్లకు దాన్యం కేటాయింపులు
### - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**మహబూబ్‌నగర్ ( వనపర్తి) సూర్య ప్రతినిధి:** రాబోయే వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ని సమావేశం మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. గత సీజన్లలో ఆయా మిల్లర్లు వారు పూర్తి చేసిన సీ ఎం ఆర్ కు అనుగుణంగా నిబంధనల ప్రకారమే బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. లేని పక్షంలో కొత్త ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ సారి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని, 80 శాతం సన్న ధాన్యమే రాబోతుందని చెప్పారు. ఈ సారి ఎఫ్ ఏ క్యూ ప్రమాణలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కాబట్టి, ధాన్యం కేటాయింపులు పొందడానికి మిల్లర్లు గతంలో ఉన్న పెండింగ్ పూర్తి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, ఇతర అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలి
### - మహేష్ గౌడ్ డిమాండ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** గీత వృత్తిని దెబ్బతీస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధి బిజ్వార్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ సన్నిధిలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వమే ఆదాయ వనరుల పేరుతో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తోందని, దీని ప్రభావంతో గీత వృత్తిని ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్న వేలాది కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారని మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తాటి చెట్లపై పనిచేస్తూ ప్రమాదవశాత్తు వికలాంగులైన కార్మికులకు బకాయిలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గీత కార్మికుల కుటుంబాల్లోని నిరుద్యోగ యువతకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు పూజారి నారాయణ గౌడ్, నరసింహ గౌడ్, వెంకప్ప గౌడ్, రవి గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ ఆలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక దీపోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రజలు ప్రత్యేక పూజలు చేసి దీపాలు వెలిగించారు.శివలింగం ఆకారంలో ప్రత్యేక ముగ్గులతో శోభ, సుజాత, వీణ అలంకరించారు.అనంతరం దీపోత్సవంలో పలువురు పాల్గొని, కార్తీక మాసంలో దీపోత్సవ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మీరాబాయి, మక్తల్ మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ, మనసాని సరళ, వడ్వాట్ సుజాత, రేఖ, శిరీష, ఇతర మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న విద్యాసంస్థల బంద్
### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ పిలుపు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల మొత్తాన్ని విడుదల చేయాలని అక్టోబరు 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.బందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను దామరగిద్ద మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు.ఇట్టి బంద్ కార్యక్రమం రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలలు, యూనివర్సిటీలకు వర్తిస్తుందన్నారు.నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని, విద్యార్థులు బందులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మహేష్ యాదవ్ జిల్లా కమిటీ మెంబర్ వెంకటేష్. విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓ ఆకస్మిక మృతి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామానికి చెందిన ఏ ఈ ఓ నవీన్ కుమార్ రెడ్డి(42) ఆకస్మికంగా చనిపోయారు, ఏడిఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురయ్యారు, హైదరాబాలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం చనిపోయారు, ఏఈఓ మృతి పట్ల ఉద్యోగులు రైతులు తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు, కొంతకాలం క్రితం ఆయన తెలకపల్లి ఏఈఓ గా పని చేశారు,మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, స్వగ్రామంలో సాయంత్రం అంతక్రియలు నిర్వహించారు, ఏఈఓ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## ర్యాగింగ్‌కి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు




**మద్దూరు సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం బూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళా భద్రత, గురించి వివరించారు, బాలికల విద్య, సమానత్వం, సైబర్ నేరాలు, డ్రగ్స్ వ్యసనం నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిషేధం, మరియు సమాజంలో యువత పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి లు మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజానికి మంచి మార్పు తీసుకురావాలని, కోరారు మహిళా భద్రత కోసం ఎవరైనా వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన వెంటనే షి టీమ్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 / 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు మరియు షి టీమ్ పోలీసులు పాల్గొన్నరు.

## మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులకు హర్షం



**గోపాలపేట సూర్య :** ఏదుల మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా అరెస్టు చేయడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు గ్రామానికి చెందిన కొమ్ము ఆంజనేయులు యాదవ్ ఆత్మహత్య చేసుకునిమృతి చెందడానికి కారకుడైనందుకు అరెస్ట్ చేయడం పట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు, మేక మృతి.



**శ్రీరంగాపుర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన గొల్ల కాంతయ్య గొర్లను కాచుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో రంగవరం గ్రామ సమీపంలో గల కాలువ దగ్గర గొర్లను మేపుతుండగా కాలువ పై ఉన్న వ్యవసాయ మోటార్ కు సంబంధించిన విద్యుత్ తీగలు ప్రమాదకరంగా నేలపై పడి ఉండడంతో తీగలను తాకిన 20 గొర్రెలు విద్యుత్ షాక్ కి గురికావడం జరిగింది. ఇది గమనించిన గొర్ల కాపరి కాంతయ్య వెంటనే సమీపంలో గల ట్రాన్స్ఫార్మర్ ను ఆఫ్ చేశాడు. ఈ ఘటనలో రెండు గొర్రెలు ఒక మేకపోతు విద్యుత్ ఘాతానికి అక్కడికక్కడే మృతి చెందాయి. కాంతయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తోటి గొర్ల కాపర్లు అధికారులను కోరడం జరిగింది.

## తేమ శాతం అధికంగా ఉన్నా పత్తి కొనుగోలు చేయాలి
### - సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా విజ్ఞప్తి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన అనూహ్య వర్షాల కారణంగా పత్తి తేమ శాతం 12 శాతం కంటే అధికంగా నమోదవుతోంది. ఈ నేపథ్యంలో, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి ఆరబెట్టిన తర్వాత కూడా వర్షాలు పడటంతో తేమ శాతం పెరిగిందని, అయినప్పటికీ సంబంధిత అధికారులు తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లాలో సీసీఐ అధికారులు తేమ శాతం అధికంగా ఉందని పేర్కొంటూ పత్తి ట్రాక్టర్లను తిరిగి పంపించడాన్ని నర్సింహా తప్పుబట్టారు. రైతులు స్లాట్ బుక్ చేసుకొని పత్తి అమ్మేందుకు సిద్ధమవుతున్న సమయంలో క్యాన్సలేషన్ జరగడం వల్ల వారు మానసికంగా కుంగిపోతున్నారని తెలిపారు. మూడు సార్లు ట్రై చేస్తే బ్లాక్ అవుతుందనే భయంతో రైతులు వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. అధిక వర్షాలు, చలి కారణంగా రైతులు టార్పాలిన్‌తో కప్పి పత్తిని తీసుకొచ్చినా తేమ శాతం తగ్గడం లేదు. ఈ పరిస్థితుల్లో, ఎమ్మెల్యేలు, మంత్రులు తగిన చర్యలు తీసుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన పత్తిని తిరిగి పంపకుండా, తేమ శాతాన్ని కొంత మేర అటు ఇటుగా ఉన్నా కొనుగోలు చేయాలని నర్సింహా కోరారు. ఈ సంవత్సరం పూత, పిందె దశలో వర్షాలు కురవడం వల్ల పత్తి దిగుబడి తీవ్రంగా తగ్గిందని, మిగిలిన పత్తిని అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్న రైతులు వర్షాల వల్ల తేమ శాతం అధికంగా వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అండగా ప్రభుత్వాలు ఉండాల్సిన బాధ్యత ఉందని నర్సింహా స్పష్టం చేశారు. రైతులు ధైర్యంగా పంటలు పండించాలంటే విత్తనాలు నాటిన దశ నుంచి పంట అమ్మే దశ వరకు వాతావరణ బీమా సౌకర్యం కల్పించాలని నర్సింహా సూచించారు. ఈ బీమా ఉంటే రైతులు ఎవ్వరిని బ్రతిమిలాడే అవసరం ఉండదని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఈ సమస్యను వివరించి రైతులకు న్యాయం చేయాలని నర్సింహా విజ్ఞప్తి చేశారు.

## గ్రామ.ప్రజలతో ఫెల్ట్ నీడ్స్ సేకరణ
### - టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామ ప్రజలను నారాయణపేట పోలీసులు కలుసుకొని ఫెల్ట్ నీడ్స్ (ప్రజల అవసరాలు, సమస్యలు, సూచనలు) గురించి తెలుసుకున్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, పోలీస్ సేవల మెరుగుదల దిశగా ప్రజల అభిప్రాయాలు సేకరించడం ద్వారా పోలీస్–ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని పోలీసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులతో నేరుగా మాట్లాడి, వారి భద్రతా సమస్యలు, స్త్రీల భద్రత, సైబర్ నేరాల అవగాహన, ట్రాఫిక్ నియమాలపై చర్చించారు. ప్రజలు కూడా తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నందున గ్రామంలో రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని, గ్రామంలో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ వాటర్ సరిగా రావడం లేదని, గ్రామ పరిసర రైతులకు కోతుల బెడద ఎక్కువగా ఉందని, చిరుత పులుల సంచారం ఎక్కువగా ఉన్నందున భద్రత కావాలని ఇలా కొన్ని వివరించారు. పోలీసు అధికారులు ప్రజల సూచనలను శ్రద్ధగా విని, సంబంధిత విభాగాల ద్వారా సమస్యల పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ… “అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆత్మస్ఫూర్తితో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, పోలీస్ సేవలను మరింత సద్వినియోగం చేసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై ఆంజనేయులు, నరసింహ, సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వాడకం దుష్ప్రభావంపై ప్రభావంపై అవగాహన కార్యక్రమం
### - తల్లిదండ్రులు గర్వపడేలా విద్యార్థులు మెలగాలి



**మహబూబ్ నగర్ పియూ సూర్యన్యూస్:** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ ప్రజానాట్యమండలి నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గంజాయి, మారకద్రవ్యాల వాడకం విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తున్న దుష్ఫలితాలను విద్యార్థులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు బస్సు కళాజాత నిర్వహిస్తున్నారు .హైదరాబాద్ నిజాం కళాశాల నుండి బయలుదేరిన బస్సు కళాజాత మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలోని అకాడమిక్ ఆడిటోరియంలో విద్యార్థిని విద్యార్థులకు నాటక రూపంలో కళా ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పిరమేష్ బాబు హాజరై ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి విశ్వవిద్యాలయాలు వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్నటువంటి ఆశలను నెరవేర్చడానికి కష్టపడి చదివాలని అలాగే పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి లైబ్రరీ ప్రయోగశాలలు ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు కొకైన్, గంజాయి మరియు మారకద్రవ్యాల వంటివి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.నాటక రూపంలో గంజాయి బారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకున్నటువంటి విద్యార్థులను నాటక రూపంలో చూపించినందుకు ప్రజానాట్యమండలి కళాకారులను అభినందించారు. డైరెక్టర్ ఎస్సీ ఎస్టీ సెల్ డాక్టర్ నాగన్న కుమారస్వామి మాట్లాడుతూ ,కళ కోసం కాదు ప్రజల కోసమని పాలమూరు జిల్లాలోని కవులు గోరేటి వెంకన్న మరియు ఇతర కవులు గద్దర్ సుద్దాల హనుమంతు, సుద్దాల అశోక్ తేజ ఇతర కళాకారులు ప్రజలను చైతన్యం చేయడంలో వాళ్ల యొక్క జీవితాలను ధారబోశారన్నారు. యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, చీఫ్ గార్డెన్ ఎం కృష్ణయ్య, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. మాధవి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి ,ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు. ఈ సాంస్కృతిక కార్యక్రమం పల్లె నరసింహ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కే శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్, కే లక్ష్మీనారాయణ, కే ఉప్పలయ్య, ఆ రెల్లి రవి, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కే పద్మావతి, ఇందిరా, రాము మరియు ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతాంగం మళ్లితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుంది



**ఐజ సూర్య న్యూస్ :** ప్రస్తుతం ఏ పంట సాగు చేసినా రైతుకు పెట్టుబడి భారం అవుతున్నదని ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతాంగం మళ్లితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ అన్నారు. మంగళవారం నాడు జిల్లా సహకార శాఖ (అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ, టీజీ ఆయిల్ ఫెడ్ సౌజన్యంతో పట్టణంలోని రైతువేదిక లో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సింగిల్ విండో) చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి అక్బర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయమే పెద్ద గుదిబండ అవుతున్న తరుణంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిచారించాయన్నారు. ఈ పంట సాగు వల్ల క్రిమిసంహారక మందుల వినియోగం 90 శాతం పైనే తగ్గిపోతుందని, దాంతో వాతావరణ కాలుష్యం భూసారం తగ్గిపోవడం వంటి అనేక అవరోధాలు తొలగిపోతాయన్నారు. జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో పామ్ ఆయిల్ దిగుమతి కోసం ఏటా 70 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని (ఫారిన్ ఎక్స్ఛేంజ్) ప్రభుత్వం వెచ్చిస్తుందని, ఆ ఖర్చును ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు పెద్ద ఎత్తున రైతులకు సబ్సిడీ అందిస్తే, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లబ్ది పొందే అవకాశాలు ఉన్నాయనే ఉద్దేశంతో రైతులను ఆ దిశగా కార్యోన్ముఖులను చేస్తుందన్నారు. సహకార సంఘాల ద్వారానే రైతుల సమీకరణ, మంచి కార్యాచరణ ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పాక్స్ ల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ శివనాగిరెడ్డి ఆర్టికల్చర్ ఆఫీసర్లు మహేష్,రాజశేఖర్ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్, ఫీల్డ్ ఆఫీసర్లు అశోక్ రెడ్డి, మంజునాథ్,మేఘ రెడ్డి, శివకుమార్,శశిధర్ సింగిల్ విండో కార్యదర్శి మల్లేష్, సిబ్బంది జీవన్, శ్రీనివాస్,మహేష్ వివిధ గ్రామాల నుంచి 200 మంది రైతులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం - ఎస్సై నవీద్



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ యంత్రాంగ ధ్యేయమని ఎస్సై నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గుడేబల్లూర్ గ్రామ ప్రజలకు ఫెల్ట్ నీడ్స్, శాంతి భద్రతల,నేరాల నియంత్రణ , సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ నేరాలు, డ్రగ్స్ , అనుమానిత వ్యక్తుల నుండి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్ని పలు సూచనలు సలహాలు సూచించారు. ముఖ్యంగా మత్తు పదార్థాల కారణంగా యువత, యువకులు అనారోగ్యానికి గురికావడమే కాకుండా బంగారు భవిష్యత్తుపై ప్రభావం చూపుతూ అసాంఘిక కార్యకలాపాల వైపు దారిమల్లె ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు ,స్త్రీల భద్రత, ట్రాఫిక్ నియమాలను పాటించాలని వివరించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పోలీస్ ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరచడం, అమరవీరుల త్యాగాల స్మరించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని పోలీస్ సేవలను మరింత సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేర నియంత్రణకు చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి జవాబుదారీతనంతో కూడిన సేవలందిస్తామన్ని ఎస్సై పేర్కొన్నారు. గ్రామంలో అనుమానాస్పద కార్యకలాపాలు జరిగిన, అలాంటి వ్యక్తులను గుర్తించిన వెంటనే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సమావేశంలో పాల్గొన్న సరిత తిరుపతయ్య, డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని అమరవాయి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య, జోగులాంబ గద్వాల్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ సిరాజ్ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో సరిత తిరుపతయ్య మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పాన్ని గుర్తుచేశారు. మహిళల కోసం వడ్డీ లేని రుణాలు, ఉచిత రవాణా, రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ కంపెనీలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీలు, ఆర్టీసీ అద్దె బస్సులు వంటి వ్యాపారాల్లో మహిళా సంఘాలకు అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని మంజూరు అయినట్టు తెలిపారు. ఇల్లు కట్టుకొనే స్థితిలో లేని పేదలకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాకాలను మహిళలు అంతా అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా ఒక్కో మహిళా సంఘం ప్రతినెల 70 వేల రూపాయలను సంపాదిస్తున్నట్లు, పెట్రోల్ బంకుల ద్వారా ప్రతినెల 4 నుంచి 5 లక్షల వరకు ఆదాయం మహిళా సంఘాలకు వస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివాకర్ గౌడ్, హుస్సేన్ పీర్, కురువ మోహన్, సిరాజ్, గాండ్ల రమేష్, అబ్దుల్ రహమాన్, ఖాజా హుస్సేన్ ,ప్రవీణ్ ,లాలు, సిరాజ్, తేజ గౌడు, రాధాకృష్ణ గౌడ్, అలిపిర్, రాముడు ,మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి



**ధన్వాడ సూర్య న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందనీ నారాయణ పేట ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వింజమూరు దామోదర్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే నవంబర్ 1వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ఎష్ఎ్.వశ్రీఖఅస్త్రుఋఖ.స్త్రశీజ.ఱఅ "/వశ్రీఖఅస్త్రుఋఖతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## జాతీయ సాహిత్య పరిషత్ పాలమూరు నగర శాఖ నూతన కమిటీ ఎన్నిక



**పాలమూరు సూర్య న్యూస్ :** జాతీయ సాహిత్య పరిషత్ (జాసాప) పాలమూరు నగర శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాసాప రాష్ట్ర కార్యదర్శి ఉమ్మెంతల మహేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జాతీయ సాహిత్య పరిషత్ కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. జాతీయ సాహిత్య పరిషత్ పాలమూరు నగర శాఖ అధ్యక్షులుగా జి. శాంతారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా చంచల రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చుక్కాయపల్లి శ్రీదేవి,సహ కార్యదర్శిగా మౌనయ్య కోశాధికారిగా బండారు సునీతను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాసాప జిల్లా అధ్యక్షులు ఇరువింటి వెంకటేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శి పూదత్తు కృష్ణమోహన్ లు నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ సాహిత్య కళాపోషణకు మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మండల కేంద్రంలోని పోచమ్మ దేవతకు బోనాలు కురిహిని శెట్టి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈనాడు జర్నలిస్ట్ చిన్నయ్య, నీలకంఠుడు శివకుమార్, చంద్రశేఖర్, నరసింహులు, కిరణ్ మహిళలు, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## డీకే అరుణని కలిసిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి



**నర్వ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లాను వ్యవసాయ ఆస్పిరేషనల్ జోన్ గా ప్రకటించడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ని మహబూబ్నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి, అదేవిధంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లోని రైతులకు అవసరమైనటువంటి వ్యవసాయ పనిముట్లు, గిడ్డంగులు,కోల్డ్ స్టోరేజ్ రూమ్ లు మొదలైనటువంటి వాటిని మంజూరు చేయాలనీ కోరారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నర్సన్ గౌడ్ పాల్గొన్నారు.

## పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు కు వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన కమిటీ సభ్యుల తొలి సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహజ మరియు సేంద్రీయ వ్యవసా యాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనో పాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే పథకం ఉదేశ్యం అని ఆమె తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాల న్నారు. ప్రణాళిక కంటే ముందుగా జిల్లాలో ప్రస్తుత స్థితిని నిర్ధారించడానికి ఒక బేస్‌లైన్ సర్వే చేపట్టాలన్నారు. ఇందులో 9 అంశాలు ఉంటాయని ఆమె తెలిపారు. అందులో జిల్లా సగటు కంటే ఉత్పాదకత తక్కువగా ఉన్న బ్లాక్‌లు / గ్రామాల గుర్తింపుతో పాటు, గణనీయమైన కవరేజ్ ఉన్న ప్రధాన పంటలు, పండ్లు మరియు కూరగాయల వ్యవసాయ ఉత్పాదకత. ఉత్పాదకత తక్కువగా ఉండటానికి గల కారణాల నిర్ధారణ విశ్లేషణ, తద్వారాస్వల్ప, మధ్యస్థ మరియు దీర్ఘకాలిక చర్యలను గుర్తించవచ్చు మరియు కొనసాగుతున్న పథకాలకు జోక్యాలను అనుసంధానించవచ్చు. గిడ్డంగులు, రైపింగ్ ఛాంబర్లు, మార్కెట్ యార్డులు మొదలైన వాటితో సహా పంటకోత అనంతర మౌలిక సదుపాయాల అంతరాలను గుర్తించడం. కోల్డ్ స్టోరేజ్, రిఫ్రిజిరేటెడ్ వ్యాన్లు మొదలైన వాటితో సహా కోల్డ్ చైన్ అంతరాలను గుర్తించడం. మత్స్య సంపద మరియు పాల సగటు ఉత్పాదకత మరియు ఏదైనా లోటుకు కారణాలు. కీలకమైన పోషక లోపాలను గుర్తించే జిల్లా యొక్క సాధారణ నేల ఆరోగ్య పటం. జిల్లాలో పండిస్తున్న ప్రధాన పంటలలో ఉద్యానవన విత్తనాలు / మొక్కల పదార్థాల లభ్యతలో ప్రాంతాల వారీగా నిర్దిష్ట అంతరాలు అలాగే తాజా వాతావరణ స్థితిస్థాపక విత్తన అధికారం లభ్యత. జిల్లాలో క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి మరియు ప్రాధాన్యతా రంగ రుణాల స్థాయి మరియు జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యాల సాధనలో లోపానికి కారణాలు. ప్రకృతి వైపరీత్యాలు, పంటల తెగుళ్ళు మరియు వ్యాధులు, పశువుల వ్యాధులు మొదలైన వాటికి సున్నితమైన ప్రాంతాల గుర్తింపు అంశాల వారీగా క్లుప్తంగా నివేదిక తయారు చేసి అందుకు తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బేస్‌లైన్ సర్వే, డయాగ్నస్టిక్ విశ్లేషణ ఆధారంగా, జిల్లా వ్యవసాయ–వాతావరణ ప్రాంతం వనరులకు అనుగుణంగా సమగ్రమైన %డ% స్థిరమైన వ్యవసాయం, అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె చెప్పారు. పంట తీవ్రత, ఉత్పాదకత, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ఉద్యానవన/మత్స్య పరిశ్రమ/పశుపోషణ మరియు రుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న ఐదేళ్ల ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని, ఐదు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాల భౌతిక లక్ష్యమని, ఈ లక్ష్యాలను భౌతిక ఆర్థిక పరంగా ఐదు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, మత్స్య, ఆర్టికల్చర్ జిల్లా సహకార సంస్థ అధికారులతో ఆయా శాఖలలో కొనసాగుతున్న ప్రస్తుత అభివృద్ధి పనులు, పథకాల అమలు గురించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు దోహద పడుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అయితే రెండు రోజుల్లో బేస్ లైన్ సర్వేతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని, అలాగే డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్ డి ఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ. ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి రమణారావు,పశుసంవర్ధక శాఖ అధికారి అనిరుద్, కేవీకే శాస్త్రవేత్తలు రాజేంద్ర కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రిసెర్చ్ మెథడాలజీ జాతీయ స్థాయి వర్క్‌షాప్

### - ఈ వర్క్ షాపు విద్యార్థులకే కాక అధ్యాపకులకు కూడా ఉపయోగపడుతుంది





**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ %డ% సైన్స్ అటానమస్ కళాశాలలో ప్రిన్సిపల్ సెమినార్ కన్వీనర్ డాక్టర్ పి రాములు అధ్యక్షతన రీసెర్చ్ మెథడాలజీ పై నిర్వహించిన ఒక్క రోజు జాతీయ స్థాయి వర్క్ షాప్ విజయవంతం అయ్యింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిలుగా మరియు రిసోర్స్ పర్సన్స్‌గా పాలమూరు యూనివర్సిటీలో కామర్స్ విభాగానికి చెందిన డాక్టర్ ఎం అనురాధ రెడ్డి,డాక్టర్ కె రాజకుమార్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో అనురాధ రెడ్డి కళాశాల గురించి వివరిస్తూ రాష్ట్ర స్థాయిలోనే పాలెం డిగ్రీ కళాశాలకు ఒక చరిత్ర ఉందని,అనేకమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి గొప్ప పండితులు, మేధావులుగా గొప్ప ఉద్యోగాల్లో స్థిర పడ్డారని తెలిపారు. కళాశాలను స్థాపించిన సుబ్రహ్మణ్యం శర్మ కష్టానికి ప్రతిఫలం అందించాలని సూచించారు. కావునా విద్యార్థులందరూ కళాశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. చదివిస్తే ఉన్న మతి పోయింది అన్నట్టుగా కాకుండా కృషితో పట్టుదలతో, ఇష్టంతో చదవాలని అప్పుడే విజయం వరిస్తుందని వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిసెర్చ్ మెథడాలజి పరిచయం చేస్తూ విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనలో తమ మెలుకువలను మెరుగుపరు చుకోవాలంటే బోధనా సామర్థ్యం పెంచుకునేందుకు బోధనా అభ్యసన లక్ష్యాలు, బోధనా సామర్థ్యం, భావ వ్యక్తీకరణ, సబ్జెక్టు అంశాలపై పట్టు, సబ్జెక్టు, విశ్లేషణా సామర్థ్యాలు, ఎవాల్యుయేషన్, అండర్‌స్టాండింగ్ ఆఫ్ స్ట్రక్చర్ ఆర్గ్యుమెంట్స్, తర్కబద్ధ వైఖరి వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ కె రాజకుమార్ తమ ప్రజెంటేషన్ లో పరిశోధనలో ప్రాజెక్టు రిపోర్టును ప్రావిణ్యతతో ఏవిధంగా రూపకల్పన చేసుకోవాలో వివరించారు. పరిషోదనలో ముఖ్యమైన పద్ధతులైన డేటా సేకరణ, విశ్లేషణ, అంచనా, మరియు సమస్య పరిష్కారం, భవిష్యత్తును అంచనా వేయడానికి విశ్లేషణ ఫలితాలను ఉపయోగించడం వంటి అంశాలను వివరించారు. ఈకార్యక్రమ ప్రారంభ ఉపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ విద్యార్థులకే కాక అధ్యాపకులకు కూడా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో నేరుగానే కాకుండా ఆన్ లైన్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారని,ఆఫ్ లైన్ లో 146 మంది, ఆన్ లైన్ లో వివిధ రాష్ట్రాల నుండి 56 మంది మొత్తం 202 మంది పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు అధ్యాపక బృందంతో కలిసి వర్క్ షాప్ కు హాజరైన ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి మెమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుష్మ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు నాగరాజు,శివ, రాధాకుమారి,స్వప్న, నాగలింగం,వెంకటేష్, రమేష్,ప్రవలిత,యాదగిరి,మనోజ్ కుమార్,ప్రకాష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు అక్బర్, కురుమయ్య, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజాయ్ పేరుతో గంజాయికి బానిస కావద్దు

### - ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ





**చారకొండ, సూర్యన్యూస్:** ఎంజాయ్ పేరుతో గంజాయికి బానిస కావద్దని తెలంగాణ ప్రజానాట్యమండలి రాస ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ అన్నారు. తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో తెలంగాణ ప్రధానాత్య మండలి బస్సు కళాజాత మంగళవారం మండల కేంద్రానికి చేరుకుంది. గంజాయి, డ్రగ్స్, ముత్తు పదార్థాలపై కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పల్లె నరసింహ మాట్లాడుతూ పట్టణం, గ్రామాల్లో హెూదా గంజాయి, డ్రగ్స్, ముత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఆరోగ్యాలను నాశనం చేసుకొని కన్న తల్లిదండ్రులకు కన్నీటిని మిగిలిస్తూ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. యువత మత్తుకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. అనంతరం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కొలహా మండలి సభ్యులుగా ఎన్నికైన పల్లె నర్సింహను సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్ , సిపిఐ మండల కార్యదర్శి ఏ సారపు అశోక్ గౌడ్, డాక్టర్ చిలువేరు సత్యం, భూత్పూర్ శంకరయ్య, జెసిబి వెంకటయ్య గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, లక్ష్మయ్య గౌడ్, గుండె శివ గౌడ్, చింతపల్లి అశోక్ గౌడ్, పసుల శీను, వెంకట్ రెడ్డి, గజ్జ కొండలు గౌడ్, కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న (మక్కలు) కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సందర్శించారు. మక్కలు ఎండబెట్టుకొని శుభ్రముగా తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర లభించునని రైతులకు కలెక్టర్ సూచన చేశారు.అనంతరం అప్పాయిపల్లి గ్రామంలో మెసర్స్ బాలజి ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్లును ఆమె సందర్శించారు. పత్తి రైతులతో కలెక్టర్ మట్లాడుతూ తమ పత్తిని కపాస్ కిసాన్ అప్లో స్లాట్ బుక్కింగ్ చేసుకొని వస్తే సి.సి.ఐ.పత్తి కొనుగోలు చేస్తుందని తెలిపారు. పత్తిని అరబెట్టుకొని తీసుకోనివస్తే, తేమ శాతం 8 నుండి 12 శాతం వున్నట్లైతే మద్దతు ధరలు లభించునని రైతులకు ఆమె తెలిపారు. రైతులు తెచ్చినట్టువంటి పత్తిని తేమ శాతం పరిశీలించెటప్పుడు ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సి.సి.ఐ. కొనుగోళ్ళు జరగాలని సూచించినారు. మొంథా తుఫాన్ కారణంగా రేపు, ఎల్లుండి వర్షం పడే అవకాశం వున్నందున రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు తమ సరుకులను అరబెట్టుకొని తీసుకురావలెనని లేనిచో మద్దతు ధర లభించదని సూచించారు.

## ద్యానం జీవితంలో భాగం కావాలి

### - అదనపు కలెక్టర్ గంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరికి జీవితంలో ద్యానం భాగంకావాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ గదిలో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఒక రోజు మెడిటేషన్ శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణ సి రామచంద్ర మిషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గద్దె ఆంజనేయులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు డాక్టర్ కే జయచంద్ర మోహన్ హాజరై మాట్లాడుతూ మెడిటేషన్ యొక్క ప్రాముఖ్యత, ఇది మన నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆచరించ డం వల్ల ఆరోగ్యం గా ఉండడానికి ఉపయోగపడు తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ కనీసం ప్రతి రోజు ఒక 10 నుండి 15 నిమిషాలు రిలాక్సేషన్ గా ఉండడం వల్ల సమస్యలకు సమాధానం దొరుకుతుందని పని ఒత్తిడిని జయించి, కానీ పనులు కూడా చేసుకోవడానికి చాలాచక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు యూపీహెచ్సీ వైద్యాధికారి, జిల్లాలోని ఆఫీసు సిబ్బంది ఇతర సిబ్బంది ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి మన్నె జీవన్ రెడ్డి ఆర్థిక చేయుత

### - రూ. లక్ష 35వేల ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** నిరుపేద వైద్య విద్యార్థికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకులు మన్నె జీవన్ రెడ్డి ఆర్థికంగా అండగా నిలిచారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం మాచన్ పల్లి తండాకు చెందిన కడావత్ రాజేశ్వరి ఎంతో కష్టపడి చదివి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించింది. ఆమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కాంగ్రెస్ నాయకులు మన జీవన్ రెడ్డి ఆర్థికంగా చేయూత అందించారు. కళాశాల ఫీజు రూ. లక్ష 35వేలు ను ఆన్ లైన్ లో విద్యార్థికి పంపించారు. ఈ సందర్భంగా మన్నే జీవన్ రెడ్డికి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మన్నే జీవన్ రెడ్డి ఎంతోమందికి వైద్య చికిత్సల కోసం, విద్యార్థుల ఫీజుల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి వచ్చిన వెంటనే ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### - కోస్గి పట్టణ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష





**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కడ, టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ.350 కోట్ల నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనులపై ప్రజా ఆరోగ్యశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. పట్టణంలో నిర్మించే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తుఫాను నీటి కాలువలు, ప్రధాన లింక్ రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు, నీటి సరఫరా పైపు లైన్ల పనుల పురోగతిపై చర్చించారు. ప్రస్తుతం వాటి నిర్మాణ పనుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్‌తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి మ్యాప్ ద్వారా కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు.అనంతరం కలెక్టర్ పట్టణంలో యుజిడి లేయింగ్ ఏరియా, డంపింగ్ యార్డ్, ప్రధాన లింక్ రోడ్లు, సైన్స్ మ్యూజియం, బిసి కాలనీలోని పార్కుల ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. స%శీ%పల్లి శివాలయం ఆలయ ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలని మున్సిపల్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఇంజినీర్ జ్ఞానేశ్వర్, వర్క్ ఇన్స్ పెక్టర్ బాల్ రామ్ పాల్గొన్నారు.

# డయాలసిస్ విభాగాన్ని తక్షణమే తరలించండి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**మహబూబ్‌నగర్ (వనపర్తి) సూర్య ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్నడయాలసిస్ విభాగాన్ని ఎంసీహెచ్ వెనక నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలోకి తరలించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంశివారులో ఉన్న మెటర్నటీ చైల్డ్‌హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీటినిల్వను పరిశీలించిన కలెక్టర్ నిల్వ లేకుండా చేసేందుకు డ్రైనేజ్ కాలువలను నిర్మించి నీరు బయటకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనం వెనుక వైపున ఇంకుడు గుంతలను తవ్వించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంసిహెచ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెజర్ ఆక్సిజన్ ప్లాంట్ విభాగాన్ని పరిశీలించి వేగంగా వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. ఎం.సీ.హెచ్ తోపాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో త్వరితగతిన ఆక్సిజన్ వెంటిలెటర్ సదుపాయాన్ని వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీజీఎంఎస్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న డయాలసిస్ విభాగం మొదటిఅంతస్తులో ఉన్నందున రోగులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి నవంబర్1 నాటికి జీజీహెచ్‌లో ఉన్న డయాలసిస్ విభాగాన్ని నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలోకి తరలించేందుకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. టీహబ్‌లో రిపేరుకు గురైన బయో కెమిస్ట్రీ యంత్రాన్ని వేగంగా మరమ్మతులు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ కు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపర్డెంట్ రంగారావు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయినాథ్‌రెడ్డి, పరిమళ, టిజిఎస్ఎమ్ఐ డిసి ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఓటర్ జాబితా పరిశీలించిన ఆర్డీవో సురేష్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లితాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ ఓటరు జాబితాను పరిశీలించారు, ఓటర్ జాబితా వర్గీకరణ పై వి ఎల్ వో లకు అవగాహన చేశారు, అదేవిధంగా తాసిల్దార్ జాకీర్ అలీతో మాట్లాడుతూ భూభారతి తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆర్ ఐ లు రామస్వామి శ్రీనివాసులు జి పి ఓ లు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి రూరల్, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757